## మరింత గెలుపు.. అభివృద్ధికి మలుపు



ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టిన ఆయన వదిన పువ్వాడ జయశ్రీ, ఆమె కోడలు సాయి శిరిణి

## పువ్వాడ పువ్వులే కావాలనా..



ఖమ్మం నగరంలోని ఇంటింటి ప్రచారంలో పువ్వాడకు పువ్వులు అందిస్తూ మళ్లీ మీరే గెలవాలి అన్నా అంటూ నవ్వులు చిందిస్తున్న యువతి

## జజ్జనకరి జనారే.. కేసీఆర్ 'తీన్'మారే..



చుంచుపల్లి మండల ప్రచారంలో తీన్‌మార్ స్టెప్పులేస్తూ మళ్లీ సీఎం కేసీఆరే అంటున్న యువతులు..

# ప్రచార హోరు

**ఊరూరా బీఆర్ఎస్ అభ్యర్థులకు నీరా'జనం'**

**ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్ల అభ్యర్థన**

**పదేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం ఊరూరా జోరుగా సాగుతున్నది. రోడ్ షోలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు నియోజకవర్గంలోని గ్రామాలకు విచ్చేసిన అభ్యర్థులకు మేళ తాళాలతో ప్రజలు, కోలాటాలతో మహిళలు నీరా'జనం' పలికారు. నుదుట తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థులు ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ.. మ్యానిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

*- ఖమ్మం, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## కమలన్నా.. బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్నాం విజయం మీదే..



చింతకాని మండలంలో ప్రచారంలో భాగంగా కమల్‌రాజ్‌కు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

## పెద్దాయనా.. మదనన్నకు ఓటేయి పింఛన్ డబుల్ వస్తయి..



గుబ్బగుర్తిలో నాగభూషణంను పరామర్శించి ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ నామా, మదన్‌లాల్

## పతి కోసం సతి ప్రచారం..



సత్తుపల్లి పట్టణంలో భర్త సండ్రను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సతీమణి మహాలక్ష్మి

## గిరి'జనా'నందం..



కారేపల్లి మండలంలో ప్రచారంలో గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్

## • సండ్రకు ఓటేద్దాం.. సమస్యలు పరిష్కరించుకుందాం..



పెనుబల్లి మండలం టేకులపల్లిలో సండ్రను మరోసారి ఆశీర్వదించాలని ఓటు అభ్యర్థిస్తున్న కుమారులు

## • కాంగ్రెస్‌ను ఆటాడుకుందాం..



గుండాల మండల ప్రచారంలో గ్రామస్తులతో కలిసి నృత్యం చేస్తున్న పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

## • ప్రతి పక్షాలను వాలీబాల్ ఆడుకుంటా..



ములకలపల్లి మండలం ఆనందపురంలో యువకులతో కలిసి వాలీబాల్ ఆడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా

## • గులాబీ జెండా.. మనందరికీ అండ



చర్ల మండలం దానవాయిపేటలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం